ప్రజాశక్తి
సోమవారం 15 జనవరి 2024



కళ తప్పిన సంక్రాంతి

- వర్షాభావంతో రైతులకు నష్టాలు - మధ్య తరగతిపై పెరిగిన ధరల ప్రభావం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఒకప్పుడు సంక్రాంతి అంటే వాకిళ్లలో ముగ్గులు... హారిదాసుల కీర్తనలు... గంగిరెద్దుల ఆటపాట... పతంగుల ఆటలో యువత కేరింతలు..... పల్లెల్లో పండుగ సందడి ఇవన్నీ జోడించుకుని సంక్రాంతి శోభను సంతరించుకొనేది. భోగి, కనుమ, సంక్రాంతి మూడురోజుల ముచ్చటైన పండుగ ఈ సారి కూడా కళ తగ్గింది. ఈ ఏడాది వర్షాభావంతో రైతులకు నష్టాలే మిగిలాయి. మరో వైపు పెరిగిన నిత్యావసరాల ధరల ప్రభావం మధ్య తరగతి ప్రజలపై పడింది. దీంతో ఉన్న దాంట్లోనే పండుగను చేసుకోనున్నారు...

రైతులకు పంటలు చేతికొచ్చే పండగ సంక్రాంతి. కొత్త పంటలు చేతికి అందితే సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. ఈ ఏడాది ఒక సారి అధిక వర్షాలు, మరో సారి వర్షాభావం రైతులకు నష్టాలను మిగిల్చాయి. జిల్లాలోని 49 మండలాల్లో వర్షానికి, వర్షానికి మధ్య అంతరాలు (డ్రైస్పెల్స్) ఏర్పడ్డాయి. వర్షానికి, వర్షానికి మధ్య మూడు వారాలు లేదా అంతకంటే ఎక్కువ అంతరం ఏర్పడితే దాన్ని డ్రైస్పెల్‌గా విపత్తుల విభాగం పరిగణిస్తుంది. జిల్లాలో డ్రైస్పెల్ పరిస్థితి ఏర్పడిన 49 మండలాల్లో 14 మండలాల్లో ఒక డ్రైస్పెల్, 32 మండలాల్లో రెండు డ్రైస్పెల్‌లు, మూడు మండలాల్లో మూడు డ్రైస్పెల్‌లు ఏర్పడ్డాయి. ఖరీఫ్ ప్రారంభమైన ఆగస్టు నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితే నెలకొంది. జిల్లా వ్యాప్తంగా 2,07,514 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 1,04,113 మంది రైతులు నష్టపోయారు. జిల్లాలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోలాగా సంక్రాంతికి వంటకాలను చేసుకుంటారు. ఆదోని ప్రాంతంలో నువ్వులు, బెల్లం, నవ ధాన్యాలతో భర్తరొట్టి అనే పేరుతో ప్రత్యేక వంటకం చేసుకుంటారు. గతేడాది నువ్వులు కిలో రూ.70 ఉండగా ఈ ఏడాది రూ.110కు పెరిగాయి. దానికి తోడు పంట సరిగ్గా లేకపోవడంతో దొరకడం కూడా కష్టంగా మారింది. కిలో బెల్లం రూ.50, లీటరు నూనె రూ.100కు చేరాయి. హొళగుంద ప్రాంతంలో సంక్రాంతి రోజున పాయసం వండుకుంటారు. దానిలో వాడే గోధుమ రవ్వ కిలో రూ.40గా ఉంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బక్షాలు చేసుకుంటారు. లీటరు మంచి నూనె రూ.135, సన్‌ఫ్లవర్ అయిల్ రూ.160, కిలో శనగ బ్యాళ్లు రూ.80 నుంచి రూ.90, కంది బ్యాళ్ల రూ.100 నుంచి రూ.130 వరకు, బెల్లం రూ.50గా ఉన్నాయి. దీంతో ఉన్న దాంట్లోనే తక్కువ సరుకులతో వంటలు చేసుకుని పండగ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో కొందరు పేదలు పాయసంతోనే సరిపెట్టుకుంటున్నారు. మరో వైపు పెరిగిన గ్యాస్ ధరలు కూడా పండుగ వంటకాలకు భారంగా మారాయి.

పండుగ కాస్త కష్టమే..



పెరిగిన నిత్యావసర ధరలతో సంక్రాంతి పండుగ కాస్త కష్టంగా మారింది. ముఖ్యంగా సంక్రాంతి పండుగకు నువ్వులు ఎక్కువగా ఉపయోగిస్తారు. మార్కెట్లో కిలో రూ.100కు పైనే ఉన్నాయి. అవి కూడా మార్కెట్లో దొరకడం కష్టంగా మారింది.

- జలాజాక్షి, ఆదోని.

ఉన్న దాంట్లోనే సర్దుకుంటున్నాం



పెరిగిన ధరలకు నిత్యావసర సరుకులు కొనలేక సంక్రాంతి పండుగకు ఉన్న దాంట్లోనే సర్దుకుంటున్నాం. పేద, మధ్య తరగతి కుటుంబాలు పండుగ చేసుకునే పరిస్థితి లేదు. నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాల్సిన ప్రభుత్వాలు ఆ వైపు చర్యలు తీసుకోవడం లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర ధరలను అందుబాటులోకి తీసుకురావాలి.

- రాజశేఖర్, హోసూరు, పత్తికొండ మండలం.

జాగ్రత్తలతో ఫ్లోరోసిస్ దూరం

- ఫ్లోరైడ్ నీటితో ఫ్లోరోసిస్ - ప్రజాశక్తితో జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్



ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

"తాగునీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉంటే ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది ఈ వ్యాధి వచ్చిన వారిలో బతుకు చిగురించదు... చావు కరుణించదు అనే చందంగా మనిషి జీవితాలు ఉంటున్నాయి. నీటి వలన ఫ్లోరోసిస్ వ్యాధి సంక్రమిస్తుంది. జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి" అనిజిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ జి సుధాకర్ తెలిపారు. ఆయన ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

తాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎంత ఉండాలి ఎలా తెలుసుకోవాలి?

కన్సల్టెంట్ : తాగునీటిలో ఫ్లోరైడ్ శాతాన్ని ఆయాన్ మీటర్ తో కొలుస్తారు. నీటిలో 1.5 పిపిఎం (పార్ట్స్ ఫర్ మిలియన్)కు తక్కువగా ఉంటే మంచినీరుగా చెప్పవచ్చు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తిస్తాం.

జిల్లాలో ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు ఏవి?

కన్సల్టెంట్ : రాష్ట్ర ఆర్డబ్ల్యూఎస్ శాఖ నివేదిక ప్రకారం జిల్లాలో ప్రధానంగా క్రిష్ణగిరి, వెల్దుర్తి, కల్లూరు మండల ప్రాంతాలలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఫ్లోరైడ్ లక్షణాలు ఏవి?

కన్సల్టెంట్ : ఎముకల వ్యాధులు, కీళ్లు, మెడ, వెన్నపూస, షోల్డర్ జాయింట్ల వద్ద ఎముకలపై ప్రభావం. దొడ్డకాలుగా మారుతాయి. పళ్ళ సమస్యలు వస్తాయి. పళ్ళ మీద గీతలు, పసుపు కలర్‌లో చారలు ఏర్పడతాయి. పళ్ళు చాక్ పీస్ కలర్‌లోకి మారుతాయి. పళ్ళ మీద నలుపు, గోధుమ కలర్ చారలు ఏర్పడును పళ్ళు గుంతలుగా ఏర్పడును. జిగ్జాగ్‌గా పళ్ళు వస్తాయి. చిగుర్లు నశం కలర్‌లోకి మారుతాయి. చివరగా పిప్పి పళ్ళు ఏర్పడతాయి.

అధిక ఫ్లోరైడ్ ఉన్న పదార్థాలను తీసుకున్న వారిలో ఏమి జరుగుతుంది?

కన్సల్టెంట్ : అధిక ఫ్లోరైడ్ ఉన్న పదార్థాలను తీసుకున్న వారిలో ఆకలి తగ్గిపోతుంది. కడుపు ఉబ్బరంగా ఉంటుంది. కడుపునొప్పి తలెత్తుతుంది. గ్యాస్ట్రిక్, వికారం, వాంతులు వస్తాయి. అధిక దాహం వేస్తుంది. కండరాలు, కీళ్ల నొప్పులు ఉంటాయి. తరచూ మూత్రం వెళ్లడం జరుగుతుంది.

ఎలాంటి నీరు, ఆహార పదార్థాలు తీసుకోవాలి?

కన్సల్టెంట్ : ప్రతి ఒక్కరూ ఫ్లోరైడ్ రహిత తాగునీటిని తీసుకోవాలి. దీనికోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రక్షిత మంచినీరును అందించేందుకు కృషి చేస్తోంది. దీంతో పాటు ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి. ఆహార పదార్థాలలో క్యాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్ సి, ఐరన్ లభించే ఆహార పదార్థాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలి.





భోగి మంటలతో నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు

ప్రభుత్వ అసమర్థ వైఖరి తగదు

రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ - యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయులపట్ల వ్యవహరిస్తున్న అసమర్థ వైఖరినని విడనాడాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి పేర్కొన్నారు. ఆదివారం భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులు సరెండర్ లీవ్, బకాయిలు చెల్లించాలని కోరుతూ వాటి ప్రతులను కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట భోగిమంటల్లో దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సురేష్ కుమార్, నవీన్ పాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమకు న్యాయబద్ధంగా రావాల్సిన డిఎ, ఆరియర్లు, పిఎఫ్ లోన్లు, సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐసి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దశలవారీగా పోరాటం చేపట్టామన్నారు. ఈ నెలలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమంతో 30 నుండి ఫిబ్రవరి మూడు వరకు రాష్ట్ర కేంద్రంలో కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా , సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యహోషువా, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, జిల్లా కార్యదర్శిలు ఎటి. తిమ్మన్న, షబ్బీర్, రాముడు, సురేష్, నాగరాజు, మోహన్, రంగన్న, నరసింహ, హనుమన్న, పాల్గొన్నారు. యుటిఎఫ్ నాయకులు వారికి సంఘీభావంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, నరసింహ, కెవిపిఎస్ నాయకులు ఆనంద్‌బాబు సంఘీభావం తెలిపారు.

అంగన్ (వాడీ) వేడి

- మంటలై మండిన 'భోగి' - 34వ రోజు కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అంతా సంక్రాంతి సంబరాలు చేసుకుంటుంటే అంగన్‌వాడీల ఉద్యమం వాడీవేడిగా సాగుతోంది. భోగి పండుగ సందర్భంగా తెల్లవారు జామున 5 గంటలకే శిబిరం ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి భోగిమంట ఏర్పాటు చేసి ఆ మంటల్లో ఎస్మాచట్టం జీవో నెంబర్ 2 ప్రతులను మంటల్లో వేసి దహనం చేశారు. అంగన్వాడీల సమ్మె జిల్లా వ్యాప్తంగా 34 వ రోజుకు చేరుకుంది. సంక్రాంతి పండగ కూడా చేసుకోకుండా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొన్నారు. కర్నూలు నగరంలో ధర్నా చౌక్‌లో ఆదివారం దీక్షా శిబిరంలో అంగన్వాడీలు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కోలాటాలు ఆడుతూ తమ నిరసనను తెలిపారు. కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతిని జరుపుకోకుండా వీధులలో నిలబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా, ఎఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో వచ్చే మొదటి పండుగ సంక్రాంతికైనా న్యాయమైన కోరికలను పరిష్కారం చేస్తారని నమ్మిన అంగన్వాడీలకు నిరాశే మిగిలిందని తెలిపారు. క్రిస్మస్ పండుగ, జనవరి కొత్త సంవత్సరం పండగలను కూడా జరుపుకోలేదని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి ఇప్పటికైనా అంగన్వాడీలను ఇబ్బంది పెట్టే చర్యలను మానుకోవాలన్నారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప, ఎస్.మహమ్మద్ రఫీ, విజయ భారతి, మహేశ్వరి, విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. **కోడుమూరు:** కోడుమూరులో సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు చేరుకొని అంగన్వాడీలకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై కక్ష సాధింపు ధోరణి చేస్తున్నదన్నారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు అఖిలపక్ష పార్టీలు సంపూర్ణంగా మద్దతునిస్తున్నాయన్నారు. సిఐటియు మండల కార్యదర్శి వీరన్న,గఫూర్‌మియ్యా, నాయకురాలు సూలమ్మ, హైమావతి, ఫాతిమా, రజియా పాల్గొన్నారు. **పత్తికొండ:** అంగనవాడీకార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాశీ విశ్వనాథ్, గోపాల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెంబర్ 2 కాపీలను నాలుగు స్తంభాల కూడలిలో భోగిమంటల్లో దహనం చేశారు. తుగ్గలి సిపిఎం కార్యదర్శి శ్రీరాములు, మద్దికేర సిఐటియు మండల కార్యదర్శి రాముడు, అంగన్వాడీ నాయకురాలు కాంతమ్మ, పద్మజ, షాజహాన్ లక్ష్మిబాయ్ పాల్గొన్నారు.



నోటికినల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



పత్తికొండ : భోగి మంటలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

భూ హక్కుల చట్టం ప్రతులు దహనం

వెంటనే ఉపసంహరించుకోవాలి - ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కుల చట్టానికి సంబంధించిన ప్రతులను భోగిమంటల్లో దహనంచేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది వై.జయరాజు మాట్లాడారు. 27/ 2023 అక్టోబర్ 31 నుండి అమలులోకి వచ్చే విధంగా జిఒ నెంబర్ 512 విడుదల చేసిందన్నారు. ఈ చట్టం వల్ల రైతులకు, ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందన్నారు. రైతులకు సమగ్ర హక్కుల రికార్డు తయారవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలోని నీతి ఆయోగ్ ఈ చట్టాన్ని ప్రతిపాదించిందన్నారు. మోడల్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రూపొందించిందన్నారు. అన్ని రాష్ట్రాలు చట్టాలు చేయాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి రాష్ట్రపతి ఆమోదానికి పంపడం, రాష్ట్రపతి ఆమోదం పొందడంతో అక్టోబర్ 31 నుండి అమలుకు పూనుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడల్ యాక్ట్ రూపొందించే క్రమంలో కొన్ని నిర్ధారణలు ప్రకటించిందిన్నారు. ఈ చట్టం పేదలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. సంపన్నులకు మాత్రమే ఈ చట్టం ఉపయోగపడుతుందని ఉన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే కూడా తప్పుల తడకగా జరిగిందన్నారు. ఈ సర్వే వల్ల మరికొన్ని కొత్త భూ సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూ హక్కుల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పిపిఎస్ఎస్ రాష్ట్రనాయకులు ఇ.పుల్లారెడ్డి, ఐలు జాతీయ నాయకులు కె. విజయకుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పోతుల శేఖర్ ,రైతు సంఘం జిల్లా నాయకులు జి. అంజనేయులు, మృత్యుంజయుడు, రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బొల్లవరం వెంకట స్వామి, రజక సంఘం నగర కార్యదర్శి శేషాద్రి, ఓర్వకల్ మండలం రైతు సంఘం నాయకులు, చంద్రబాబు, మధుసూదన్, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కలెక్టరేటదెదుట భోగి మంటల్లో భూ హక్కుల చట్టం ప్రతులను దహనం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు



అవధానం చేస్తున్న కళానిధి ఆముదాల మురళి, వేదికపై పత్తిఓబులయ్య, పృచ్ఛకులు

అలరించిన అష్టావధానం

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

ప్రతి సంక్రాంతికి సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న సాహిత్యకార్యక్రమాల్లో భాగంగా టిజివి కళాక్షేత్రం అష్టావధానం ఏర్పాటుచేసింది. నగరంలోని కళాక్షేత్రంలో పత్తిఓబులయ్య అధ్యక్షతన ప్రముఖ అవధాని కళానిధి ఆముదాల మురళి అష్టావధాని నిర్వహించారు. అష్టావధానంలో పచ్ఛకులుగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ మధూసూధనాచార్యులు, డాక్టర్ చంద్రమౌళిని, డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, అవధానం సుధాకరశర్మ, సునీత, మహమ్మద్ మియా, ఇనాయ తుల్లాలు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. అవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ సాంప్రదాయ తెలుగు సాహిత్యంలో అవధానం విశిష్టకళ అని ఈ కళకు కర్నూలు జీవంపోస్తున్నదన్నారు. తన అవధాన జీవితంలో ఎక్కువ అవధానాలు నిర్వహించిన జిల్లా కర్నూలు అన్నారు. అవధాన విద్యను విశ్వవ్యాపితం చేయాల్సిన అవసరం వుందన్నారు. సభలో అవధానిని పృచ్ఛకులను కవులు డాక్టర్ వి.పోతన్న, అవధాని హర్ష కళాసమితి సభ్యులు సత్కరించారు.

సినీ నటుడు శోభన్‌బాబుకు ఘననివాళి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



సినీ నటుడు శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో సినీ నటుడు శోభన్ బాబు 88వ జన్మదిన వేడుకలను కర్నూలు నగరం లో ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరంలోని గాంధీ నగర్ వద్ద శోభన్ బాబు విగ్రహానికి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, సుధాకర్, రైల్వే ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ సినీనటుడు శోభన్ బాబు నటించిన సినిమాలు అనేక మందికి ఆకట్టుకున్నాయన్నారు. సమాజానికి ఉపయోగపడే కుటుంబ కథా చిత్రాల్లో ఆయన నటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్, దొరాబాబు, రైల్వే ప్రసాద్, యోహాన్, శ్రీను రసూల్, చిన్న రాముడు, శోభన్ బాబు సేవా సమితి సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేశారు.

ఆట స్థలాలను ప్రైవేటీకరించరాదు

సంక్రాంతి ఆటలపోటీలలో గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : ఆట స్థలాలను ప్రైవేటీకరించరాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ , ప్రజాశక్తి ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు జొహరాపురంలో క్రికెట్ ఆటల పోటీలు సిఐటియు నాయకులు దాసు,తిప్పన్నల అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజశేఖర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ విజయరామాంజనేయులు, కెవిపిఎస్ నగర అధ్యక్షులు రమణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, ఇసుక బండ్ల సంఘం నాయకులు రంగస్వామి, డివైఎఫ్ఐ నగర నాయకులు హసన్ వలి పాల్గొన్నారు. డి. గౌస్ దేశాయ్ రెండు టీములు మధ్య టాస్ వేసి ఆటను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతోనే యువకులు, విద్యార్థుల శారీరక దారుఢ్యం పెరిగి మానసిక ఉల్లాసంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న మనదేశం క్రీడలతోపాటు అన్ని రకాల అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు. దేశకీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహిళా రెజ్లింగ్ క్రీడాకారులపై బిజెపి ఎంపి లైంగికంగా వేధించాడని సిగ్గు విడిచి నోరుతెరిచి చెప్పినా, న్యాయం కోసంపోరాటం చేసినా న్యాయం జరగలేదన్నారు. భరతమాత పెద్ద కుమారుడుగా చెప్పుకునే దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు తెరవక పోవడం సిగ్గుచేటని అన్నారు. రాముని పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి నాయకులు ఈ దేశ సీతమ్మలపైన అత్యాచారాలు చేసి హత్యలు చేస్తున్న నిందితులను శిక్షించకుండా వారిని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో నిరుద్యోగ యువతీ యువకుల జాబ్ క్యాలెండర్ విడుదల చేయ కుండా వారి జీవితాలతో ఆడు కుంటున్నాడని విమర్శించారు. ఇలాంటి ఇబ్బందికరమైన పరిస్థితుల్లో కూడా దాతల సహకారంతో సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ , ప్రజాశక్తి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మౌలాలి, మధు, ప్రసాద్, చందు, మద్దిలేటి, కృష్ణ , ప్రజా సంఘాల నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న డి. గౌస్‌దేశాయ్

యువనేత బొగ్గుల దస్తగిరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి- సి బెళగల్

కోడుమూరు నియోజకవర్గం నుండి టిడిపి టికెట్ ఆశిస్తున్న విష్ణు వర్గం యువనేత బొగ్గుల దస్తగిరికి మండలంలోని అనుచర వర్గం, విష్ణు సేనా అభిమానులు, టిడిపి శ్రేయోభిలాషులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. మొదటి సారిగా మండలానికి విచ్చేయడంతో మండల మాజీ టిడిపి కన్వీనర్ పోలకల్ చిన్న తిమ్మప్ప, యువ నాయకులు పోలకల్ అమర్, సిబెళగల్ భీమన్న,తదితరులు అయన రాగానే పూలమాలలు స్వాగతం పలికారు. సిబెళగల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి పోలకల్, గొల్లలదొడ్డి, బెళగల్, బురాన్ దొడ్డి తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్.జగన్ పాలనలో ప్రజలు అన్నివిధాల నష్టపోయారన్నారు. ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారన్నారు. అందుకే సంక్షేమ అభివృద్ధిని కాంక్షించే టిడిపిని గెలిపించాలని కోరారు.

బాలసాయి సేవలు అభినందనీయం

-బడుగులకు ఉపాధి ఇస్తున్నారు: టిజివి, రామయ్య

-ఘనంగా బాలసాయి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : శ్రీ బాలసాయి స్వచ్ఛంద సేవలు అభినందనీయమని, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి. వెంకటేష్ అన్నారు. ఆదివారం బాలసాయి బాబా జన్మదిన వేడుకలు ప్రపంచ శాంతి సదస్సు పురస్కరించుకుని శ్రీ నిలయంలో బాలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు ఆధ్వర్యంలో బాలసాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టిజి వెంకటేష్, నగర మేయర్ బివై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌వి.మోహన్‌రెడ్డి, మధన గోపాల్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డిలు హాజరయ్యారు. టిజి వెంకటేష్ మాట్లాడుతూ బాలసాయి మన మధ్య భౌతికంగా లేకున్నా ఆయన సేవలను ప్రతి ఏడాది ఆయాన జన్మదిన రోజున ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలసాయి సెంట్రల్ ట్రస్ట్‌ను ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. పేదవారికి ఉపాధిగా ఉండేలా కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, గ్రైండర్లు,పేద విద్యార్థులకు చదువుకు అవస రమైన ఖర్చులను, విద్యార్థులకు స్కూల్స్‌ను నడపడం గొప్ప కార్యక్రమాలని తెలి పారు. బివై రామయ్య మాట్లాడుతూ బాలసాయి బతికి ఉంటే నగరంతో పాటు జిల్లాలో ఎన్నో సేవలు చేసేవారని, ఆయన సేవలు నలుమూలలా చేరేలా సెంట్రల్ ట్రస్ట్ చేయడం అభినంద నీయమన్నారు. ఎస్‌వి మోహన్ రెడ్డి మాట్లా డుతూ బాలసాయి ట్రస్ట్ చాలా గొప్ప సేవలుచేస్తుందన్నారు. బాలసాయి మేనేజింగ్ ట్రస్టీ రామారావు మాట్లాడుతూ సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునగాల పాడులో ఉచిత క్లినిక్, విద్యార్థులకు పాఠశాల, గోందిపర్లలో రామలయానికి, చెన్నై, కర్నూలులో వృద్ధాశ్రమాలు, అనాథ శరణలయం, నీట్, ఇంజినీర్ పరీక్షల్లో ఉతీర్ణత సాధించి ఆర్థికంగా లేని విద్యార్థులకు సహాయం చేయడం, వారి ఖర్చుకు పూర్తిగా ట్రస్ట్ అందిస్తుందని తెలిపారు. జోహారపురంలో గుడి కట్టడానికి,నాయి బ్రాహ్మ ణుల బిల్డింగ్‌కు రూ.10 లక్షల ఇచ్చామన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ఓమ్ని, ఆర్కా, అమ్మ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఉచిత మందులు పంపిణీ ఏర్పాటు చేశామన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు ఇందిరా విజయవంతంగా నడిపించి ప్రతి ఒక్కరికి అన్ని తానై ఏర్పాట్లు చేశారు. బాలసాయి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



వికలాంగులకు ట్రైసైకిళ్లను అందజేస్తున్న రామారావు, టిజివి, రామయ్య ,తదితరులు



జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేస్తున్న టిజి.భరత్

నిరుద్యోగ యువతకు ప్రత్యేక జాబ్ మేళా : టిజి.భరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : కర్నూలులో ఉన్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ తెలిపారు. మౌర్య ఇన్‌లో ఆయన జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు రోజు రోజుకూ పెరిగిపోతున్నారన్నారు. తమ కంపెనీలో వేలాది మందికి ఉపాధి కల్పించామని. అయినప్పటికీ ఉద్యోగం కావాలంటూ తన వద్దకు రోజూ 10 దాకా అప్లికేషన్లు వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 18 కంపెనీలతో మాట్లాడి ఈ నెల 24న మౌర్య ఇన్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి ఇలాంటి జాబ్ మేళాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు భరత్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే కర్నూలుకు కంపెనీలు తీసుకొచ్చి ఇక్కడే ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, హెచ్‌డిఆర్ యూత్ సభ్యులు శివ, జనార్దన్, రాజశేఖర్, ఈశ్వర్, శీను, పరమేష్, శ్రీనాథ్, భరత్, కుమార్, ధను, రాజు, రమేష్, మధు, సాయి, పాల్గొన్నారు.

భోగిమంటల్లో చీకటి జిఒల దహనం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జగన్ ప్రభుతం ఇచ్చిన చీకటి జీఓలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడారు. వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాలు , జగన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలలో 85 శాతం ఫేయిల్ అయ్యాయన్నారు. జగన్ రెడ్డి పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షం గొంతు నొక్కేసెందుకు తెరపైకి చీకటి జిఒ 1 తెచ్చి పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నేతల కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపిన జగన్ రెడ్డి వికృత చేష్టలు, కక్ష సాధింపులతో 2023వ సంవత్సరం రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో పూర్తిగా వెంకబడిపోయిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విజనరి నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉట్ల రమేష్, నరసింహా, అశోక్, రాజేష్, శ్రీను, మోహన్, బుర్ర ఈశ్వరయ్య, రాజ శేఖర్ యాదవ్, సందీప్, పరమేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ప్రజా పాలన

ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



జీఓ ప్రతులను భోగి మంటల్లో కాల్చిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - ఆదోని

ప్రజలు మెచ్చే పాలన అందించడం మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అన్నారు. శనివారం వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక జీవోల ప్రతులను ఆదోనిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భోగి మంటల్లో కాల్చుతూ నిరసన తెలిపారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలతో మళ్లీ ఈ రాష్ట్రానికి చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడాలని నినందించారు. జగన్ అవలంబిస్తున్న ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నాయకులు రోజుకొకరు పార్టీని వీడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎంగా చంద్రబాబును చూడాలన్నదే ఆకాంక్షగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయాకులు బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, జయరాం, మల్లికార్జున, రత్నం, ఆరెకల్ రామకృష్ణ, బండారి మారెన్న, అమరావతి మహమ్మద్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆదోని ప్రెసిడెంట్ చాంద్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేవరగట్టులో భక్తుల రద్దీ

- మాల మల్లేశ్వరలను దర్శించుకున్న వైసిపి తాలూకా బాధితులు బి విరుపాక్షి



ప్రజాశక్తి -హోళగుంద

భోగి శుభదినాన్ని పురస్కరి ంచుకొని ఆదివారం దేవరగట్టు భక్తు లతో కిటకిటలాడింది. వైసిపి తాలూకా బాధితులు బి విరూపాక్షి శ్రీ మాల మల్లేశ్వరలను దర్శించుకున్నారు. ఉదయం నాలుగు గంటల నుండి బ్రహ్మ ముహూర్తం ఉండటంతో భక్తులు విరివిగా తమ మొక్కులు తీర్చుకోవడానికి క్యూ కట్టారు. మాల మల్లేశ్వర వారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు గిరి స్వామి మనోహర్ స్వాములు శ్రీ మాల మల్లేశ్వర వారి దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వైసిపి తాలూక భాద్యులు విరుపాక్షి మాట్లాడుతూ భోగి పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి భోగభాగ్యాలు అందాలని రాబోయే ఖరీఫ్ సీజన్లో మంచి వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిలను వేడుకున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎల్లార్తి దర్గప్ప, నేరనికి వీర నాగప్ప, దొడ్డబోసప్ప గొరవ రవి, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కు మద్దతుగా భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని

మణిపూర్ నుండి ముంబై దాకా ప్రారంభమైన 'భారత్ జోడో న్యాయ యాత్ర'కు మద్దతుగా ఆదోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆదోని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ శాఖ అధ్యక్షుడు ఎంఎం నూర్ మాట్లాడుతూ ఉద్యోగాలులేని యువత కోసం, అప్పుల పాలైన రైతుల కోసం, అధిక ధరలతో బాధపడుతున్న దేశ ప్రజల కోసం, సరైన వైద్యం, ఉపాధి కల్పనే జోడో న్యాయ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. యాత్ర 15 రాష్ట్రాలు 110 జిల్లాలు 6,700 కిలోమీటర్లు 66 రోజులు కొనసాగుతుందని, మార్చ్ 20 నాటికి ముంబైలో ముగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి తాయన్న, జిల్లా మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ బేగ్, ఆదోని మైనార్టీ సెల్ చైర్మన్ బి రఫీక్ అహ్మద్, మండల అధ్యక్షుడు కుప్పగల్ అయ్యప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతు, పెద్ద తుమ్మల ఏజెంట్ నరసప్ప, నూతనంగా ఎన్నికైన మండల మైనార్టీసుల అధ్యక్షుడు దాదా ఖలందర్, నిసార్ అహ్మద్, అమరావతి నగర్ రామకృష్ణ భారీ ఎత్తున అమరావతి నగర్ వాసులు, రైతులు పాల్గొన్నారు.



పోటో ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

భోగి మంటల్లో.. 'ఎస్మా' ప్రతులు



ఆలూరు : నోటీసు ప్రతులను భోగి మంటల వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- విలేకరులు

అంగన్వాడీలు 34వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగిస్తూ భోగి మంటల్లో ఎస్మా చట్టం జిఒ -2 ప్రతులను దహనం చేశారు. ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని పేర్కొన్నారు.

ఆలూరు : అంగన్వాడీల నిరసన సెగను ఉధృతం చేసి ప్రభుత్వ మెడలు వంచుతామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామంజినేయులు అన్నారు. ఆదివారం ఆలూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని 34వ రోజు చేస్తున్న సమ్మె శిబిరం ఆవరణలో ఏర్పాటు చేసిన భోగి మంటల్లో అంగన్వాడీ సెంటర్లకు అతికించిన నోటీస్ ప్రతులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామంజినేయులు మాట్లాడుతూ పండుగ పర్వదినాన ప్రభుత్వానికి భోగి మంటలు నిరసన సెగతో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. మహిళ కార్మిక శక్తి ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని అడుగుతున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెపి.నారాయణస్వామి, క్రిష్ణ,షాకీర్,గోవర్ధన్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి,పుష్పవతి, వెంకటలక్ష్మి ఆలూరు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. **ఆదోని :** జగనన్నకు చెప్పుదాం, కోటి సంతకాలు చేపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రేణుక, కరుణ, ప్రభావతి అధ్యక్షతన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్ గోపాల్, మండల సిఐటియు అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు వీరేష్, విజయ్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అంగన్వాడీ న్యాయమైన సమస్యల.అంగన్వాడీలను ప్రభుత్వము అధికారులు ఎన్ని భయభ్రాంతుల గురిచేసిన అంగన్వాడీలు భయపడే ప్రసక్తి లేదని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విమల, పద్మ, సోమేశ్వరి, లలిత, ఉమా, లక్ష్మీదేవి, ఆతోనమ్మ, రంగమ్మ, శారద, సరస్వతి, సుస్మిరి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు :** సమ్మె శిబిరం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి సర్కిల్లో భోగి మంటలు వేసి ఎస్మా చట్ట జీవో నెంబర్ 2 జీవో కాపీలను దహనం చేశారు. అనంతరం భోగి మంటల చుట్టూ సాంస్కృత గీతాలు కళాకారుల సంఘం నాయకులు కేశవులు ఆధ్వర్యంలో నృత్యం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు శైలజ, నీరజ, వరలక్ష్మి, మల్లేశ్వరి, తులసి, కృష్ణవేణి, సిఐటియు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు సి గోవిందు, బి రాముడు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి వి తిమ్మ గురుడు, ఐఎఫ్టుయు తాలూకా కార్యదర్శి ఎస్ రాజు మాట్లాడారు. **మంత్రాలయం :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో భోగి మంటల్లో ఎస్మా చట్టాల నోటీసులను వేసి కాల్చేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి హెచ్ జయరాజు, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు విశాలాక్షి, ఉపాధ్యక్షురాలు ప్రమిలమ్మ తదితరులు పాల్గొన్నారు. **కోసిగి :** మండలంలో అంగన్వాడీలు భోగిమంటల్లో జీవో2 కాపీలను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు హేప్సీబారాణి, లుసమ్మ, వరలక్ష్మిలు మాట్లాడారు. **ఆస్పరి:** మండలంలోని అంగన్వాడీలు జీవో నెంబర్ 2 ప్రతులను భోగిమంటల్లో వేసి కాల్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, మండల కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నాయకురాలు జ్యోతి,ప్రమీల, విశ్వకుమారి,దస్తగిరమ్మ లు పాల్గొన్నారు.



ఆదోని : నోటీసు ప్రతులతో అంగన్వాడీలు



ఎమ్మిగనూరులో..



మంత్రాలయంలో..



ఆస్పరి: ప్రతులను భోగి మంటలలో వేసి కాల్చుతున్న అంగన్వాడీలు

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని

పేద విద్యార్థులకు నష్టం కలిగించే జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం మార్చ్ పార్లమెంట్లో భాగంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధర్నాలో పాల్గొనేందుకు ఆదోని నుంచి విద్యార్థులు భారీగా తరలివెళ్లారు. బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి దేశంలో పేద విద్యార్థు లకు విద్య దూరం చేస్తుందని విమర్శించారు. దేశంలో విద్య ఉపాధి కల్పించాలని గత నాలుగు సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించుకోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా బిజీ ప్రభుత్వం నూతన విద్యా విధానం రద్దు చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయలు చెల్లించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ దావీద్, జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప అన్నారు. ఆదివారం ఆదోనిలో భోగి మంటలు వేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ వివాహాల కోసం జీతంలో కొంత భాగం దాచిపెట్టుకుంటే తమకు డబ్బు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చెల్లించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు నారాయణ, మల్లయ్య, నర్సయ్య గౌడ్, జనార్దన్, రాజా హుస్సేన్, శ్రీనివాసులు, ఆంజనేయులు, రంగన్న, మునాఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రూ.20వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించకుండా 4 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని తక్షణమే ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు యన్.నాగమణి, జె.ఎల్లప్ప, యస్.నరసింహులు, బి.రాఘవేంద్ర, యం.నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం యుటిఎఫ్ కార్యాలయం వద్ద భోగి మంటలు వేసి ఆర్థిక బకాయల చెల్లించలేని ప్రభుత్వ అసమర్థతను ఉద్దేశించిన కరపత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల చదువులకోరకు,వివాహాల కోరకు తమకు వచ్చే జీతంలో కొంతభాగం దాచిపెట్టుకోంటే ఆ డబ్బులు చెల్లించమని లోన్లు పెట్టుకుంటే మా డబ్బు మాకు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సకాలంలో డిఎలు చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన డిఎ అరియర్స్ రూ.6వేల కోట్లు చెల్లించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యం.రాజు, చంద్రపాల్, గురుస్వామి, వై.రామాంజినేయులు, నీలి నాగరాజు, రంగన్న, రవికుమార్, ఆంజనేయులు, శ్రీనివాసులు,నాగేశ్వరరావు, హనీఫ్, జి.నారాయణ, ఫకృద్దీన్, హనుమంతు, సంపత్,మల్లికార్జున, చిన్న ఎల్లప్ప, దుబ్బన్న, లతీఫ్, జిక్రియా,అక్బర్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



ఆదోని : భోగి మంటల్లో జీఓ ప్రతులను దగ్ధం చేసిన నేతలు



ఎమ్మిగనూరు : భోగి మంటలతో నిరసన తెలుపుతున్న నేతలు



సిఐని కలిసి స్వీట్ బాక్స్ను అందజేస్తున్న వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి

సిఐ ఎరిషావలిని కలిసిన భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం సీఐగా ఎరిషావలి పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వైసిపి మండలా ధ్యక్షులు భీమిరెడ్డి ఆయన్ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శనివారం సిఐగా ఏరిషా వలి బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ వేణుగోపాల్ రాజుతో కలిసి శాలువతో సన్మానం చేసి స్వీట్ బాక్స్ అందజేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో మీ సహయ సహకారాలు ఉండాలని సీఐ ఎరిషావలి జి. భీమారెడ్డిని కోరారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు తూచ తప్పకుండా నడచుకోవడమే కాకుండా సహకరిస్తామని భీమిరెడ్డి పేర్కొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలబడుతున్న జట్లు

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండల పరిధిలోని పి.కోటకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం డివైఎఫ్ఐ, రైతు, వ్యవసాయ, రజక వృత్తిదారుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ పోటీల్లో మొత్తం 10 కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను ఆయా ప్రజా సంఘాల నాయకులు, శ్రీ జ్యోతి టాలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్లు తిప్పన్న, లింగన్నలు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు జ్యోతి టాలెంట్ స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నారు. ఈ కబడ్డీ పోటీలను తిలకించడానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సంఘాల నాయకులు సూరి, ఉప సర్పంచ్ కౌలుట్ల స్వామి, మహబూబ్ బాషా, సుభాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీ తాగునీరు కలుషితం

ప్రజాశక్తి - దేవనకొండ

మండల కేంద్రమైన దేవనకొండలోని మాల వీధి ప్రధాన రహదారి వెంబడి ఉన్న మంచినీటి కొళాయి పైపు లైను లీకేజీ కావడంతో మంచినీరు కలుషితం కావడంతో కాలనీవాసులు అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి ఉందని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. ఆదివారం కాలనీ వాసులు మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులకు పైప్ లైన్ లీకేజీ గురించి చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పైప్ లైన్ లీకేజ్కి మరమ్మతు చేపట్టి మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



లీకేజ్ అయిన మంచినీటి పైపులైన్

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం జాతర సందర్భంగా మండల పరిధిలోని 52 బసాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర, సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ప్రీమియర్ లీగల్ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సహ పరచి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని, శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు శాలు వతో పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు నాగరాజు, హేమంతప్ప, మంజునాథ్, హరి, భీమ, ఉరుకుంద క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి

కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం విఫలం : ఆర్‌సిసి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వము, పాలకులు విఫలం చెందారని ఆర్సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం పరిధిలో గొనభావి మజర గ్రామమైన హోహనురు గ్రామాలలో సందర్శించి పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు తాగునీటి, డ్రైనేజీ సమస్యల తో ఇబ్బందులు పడుతున్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన సమస్య మాత్రం తీరడం లేదని ఆయనకు తమ బాధను వివరించారు. మరి గత ఎన్నో సంవత్సరలుగా తాగునీటి కోసం 5 కిలోమీటర్లు ప్రజలు అవస్తలతో వెళ్లాల్సి వస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆదోని పట్టణ మండలాల్లో కొన్ని గ్రామాల్లో అనేక బోర్లు వర్షాభావ పరిస్థితి వల్ల ఎండిపోయి నిరురాక భూగర్భజలాలు చెక్ డాములు లేక ఇంకిపోయి రైతులు వలస బాట పట్టడంలో జిల్లాలో మొదటి స్థానం ఉందని అలాగే జలయజ్ఞం ద్వారా పొలాలకి నీరు అందించడంలో జగన్ ప్రభుత్వం విఫలం అవ్వడం అందరికీ తెలిసిందేనని తాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహించారు. ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లాలని కోరారు. డ్రైనేజీలు సరిగా లేక రోడ్లమీద మురికి నీరు పరడాన్ని గమనించాలనీ స్థానిక ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ వీలైనంత త్వరగా ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఆర్సీసీ శ్రీకాంత్ రెడ్డి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - ఆస్పరి

చదువు తోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎఎస్ఐ ప్రనేస్వర్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెట్ నరేష్ ఆచారి అధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీలు ముగి శాయి. కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు ఎఎస్ఐ ప్రనేశ్వర్ చేతుల మీదుగా బహుమతులు అందజే శారు. మొదటి బహుమతి రూ.5,116 జోహరపురం జట్టుకు, రెండవ బహుమతి రూ.3,116 ఆస్పరి జట్టుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ క్రీడలలో గెలుపు, ఓటమిలు సహజమని, గెలుపుకు ఓటమి తొలిమెట్టు అన్ని అన్నారు. ఇలాగే క్రీడలలో పాల్గొని ఇంకా మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు అన్ని రంగాలలో నారాయణ ప్రైమ్ స్కూల్ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామాంజనే యులు, అకాడమిక్ డీన్ సతీష్ కుమార్, పిఈటి సంజన్న,నారాయణ, ఉపాధ్యాయులు ఈశ్వర్, బాలు, అంజి,అరవిందా,రవి పాల్గొన్నారు.



గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఏఎస్ఐ ప్రనేస్వర్

ఏఈ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

గ్రామాలలో అభివృద్ధికి బాటలు వేయకుండా, తన జేబు నింపుకోవడానికి అవినీతి, అక్రమాలకు పంచాయతీరాజ్ ఏఈ శంకర్ పాల్పడుతున్నాడని ఆయన దిష్టిబొమ్మను సిపిఐ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన భోగిమంటల్లో దహనం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు బజారి, తిమ్మా గురుడు, జబ్బార్ మాట్లాడుతూ గ్రామాలలో కనీసం సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయకుండా సచివాలయాలకు, నాడు-నేడు ద్వారా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పాఠశాలలకు నాసిరకమైన మెటీరియల్ ఉపయోగించి అధిక పర్సంటేజ్తో తన జేబు నింపుకుంటున్నాడని తీవ్రంగా ఆరోపించారు. అవినీతి అక్రమాలపైన ఏసీబీ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సిపిఐ నాయకులు వీరేష్, మల్లికార్జున గౌడ్, విజయేంద్ర, నరసింహులు, కాజా, ఇస్మాయిల్, రవి,కృష్ణ, లక్ష్మన్న, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
సోమవారం 15 జనవరి 2024
5
నంద్యాల




రావణ వాహనంపై గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్లు

కళ తప్పిన సంక్రాంతి

- వర్షాభావంతో రైతులకు నష్టాలు
- మధ్య తరగతిపై పెరిగిన ధరల ప్రభావం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఒకప్పుడు సంక్రాంతి అంటే వాకిళ్లలో ముగ్గులు... హరిదాసుల కీర్తనలు... గంగిరెద్దుల ఆటపాటు... పతంగుల ఆటలో యువత కేరింతలు..... పల్లెల్లో పండుగ సందడి ఇవన్నీ జోడించుకుని సంక్రాంతి శోభను సంతరించుకొనేది. భోగి, కనుమ, సంక్రాంతి మూడురోజుల ముచ్చటైన పండుగ ఈ సారి కూడా కళ తగ్గింది. ఈ ఏడాది వర్షాభావంతో రైతులకు నష్టాలే మిగిలాయి. మరో వైపు పెరిగిన నిత్యావసరాల ధరల ప్రభావం మధ్య తరగతి ప్రజలపై పడింది. దీంతో ఉన్న దాంట్లోనే పండుగను చేసుకోనున్నారు...

రైతులకు పంటలు చేతికొచ్చే పండగ సంక్రాంతి. కొత్త పంటలు చేతికి అందితే సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. ఈ ఏడాది ఒక సారి అధిక వర్షాలు, మరో సారి వర్షాభావం రైతులకు నష్టాలను మిగిల్చాయి. జిల్లాలోని 49 మండలాల్లో వర్షానికి, వర్షానికి మధ్య అంతరాలు (డ్రైస్పెల్స్) ఏర్పడ్డాయి. వర్షానికి, వర్షానికి మధ్య మూడు వారాలు లేదా అంతకంటే ఎక్కువ అంతరం ఏర్పడితే దాన్ని డ్రైస్పెల్‌గా విపత్తుల విభాగం పరిగణిస్తుంది. జిల్లాలో డ్రైస్పెల్ పరిస్థితి ఏర్పడిన 49 మండలాల్లో 14 మండలాల్లో ఒక డ్రైస్పెల్, 32 మండలాల్లో రెండు డ్రైస్పెల్‌లు, మూడు మండలాల్లో మూడు డ్రైస్పెల్‌లు ఏర్పడ్డాయి. ఖరీఫ్ ప్రారంభమైన ఆగస్టు నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితే నెలకొంది. జిల్లా వ్యాప్తంగా 2,07,514 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 1,04,113 మంది రైతులు నష్టపోయారు. జిల్లాలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోలాగా సంక్రాంతికి వంటకాలను చేసుకుంటారు. ఆదోని ప్రాంతంలో నువ్వులు, బెల్లం, నవ ధాన్యాలతో భర్తరొట్టి అనే పేరుతో ప్రత్యేక వంటకం చేసుకుంటారు. గతేడాది నువ్వులు కిలో రూ.70 ఉండగా ఈ ఏడాది రూ.110కు పెరిగాయి. దానికి తోడు పంట సరిగ్గా లేకపోవడంతో దొరకడం కూడా కష్టంగా మారింది. కిలో బెల్లం రూ.50, లీటరు నూనె రూ.100కు చేరాయి. హొళగుంద ప్రాంతంలో సంక్రాంతి రోజున పాయసం వండుకుంటారు. దానిలో వాడే గోధుమ రవ్వ కిలో రూ.40గా ఉంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బక్షాలు చేసుకుంటారు. లీటరు మంచి నూనె రూ.135, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.160, కిలో శనగ బ్యాళ్లు రూ.80 నుంచి రూ.90, కంది బ్యాళ్లు రూ.100 నుంచి రూ.130 వరకు, బెల్లం రూ.50గా ఉన్నాయి. దీంతో ఉన్న దాంట్లోనే తక్కువ సరుకులతో వంటలు చేసుకుని పండగ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో కొందరు పేదలు పాయసంతోనే సరిపెట్టుకుంటున్నారు. మరో వైపు పెరిగిన గ్యాస్ ధరలు కూడా పండుగ వంటకాలకు భారంగా మారాయి.

బ్రహ్మోత్సవాల్లో భోగి మంటలు

- రావణ వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

మకర సంక్రమణన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం భోగిమంటల కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించింది. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ భోగి మంటల కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు దంపతులు, ఏఈఓ మోహన్, స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి పాల్గొని స్వామి అమ్మ వార్ల మహా మంగళహారతులు, అనంతరం గంగాధర మండపం వద్ద భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

రావణ వాహనంపై స్వామి అమ్మ వార్లు : సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంకాలం స్వామి అమ్మ వార్లకు రావణ వాహన సేవా కార్యక్రమాన్ని గ్రామోత్సవంలో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లోని అలంకార మండపంలో స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను రావణ వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత వేదమంత్రాల మధ్య, విద్యుత్ దీపాలంకరణలు, వివిధ రకాల కళానృత్య ప్రదర్శనలు, కోలాటం, చెక్కభజనల మధ్య గ్రామోత్సవాన్ని కృష్ణదేవరాయ రాజగోపురం గుండా ప్రధాన వీధుల్లోకి ప్రవేశింప చేసి గంగాధర మండపం వద్ద మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుండి నంది గుడి, బయలు వీరభద్ర స్వామిల మీదుగా ఆలయంలోకి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.


శ్రీశైలం దేవస్థానంలో భోగి మంటల దృశ్యం

చెంచులకు ప్రత్యేక ఆహ్వానం : సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం జరగనున్న సంక్రాంతి మహోత్సవ కళ్యాణానికి చెంచు భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు అని దేవస్థానం ఇఒ పెద్దిరాజు తెలిపారు. స్థానిక సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ), అధికారుల సహకారంతో చెంచు భక్తులు బ్రహ్మోత్సవ కళ్యాణాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కళ్యాణంలో పాల్గొన్న చెంచు భక్తులకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

క్యూ కాంప్లెక్స్ మరమ్మతులు చేపట్టాలి : చైర్మన్

- శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - శ్రీశైలం

రాబోయే మహాశివరాత్రిని దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం క్షేత్రంలోని క్యూ కాంప్లెక్స్‌లో, క్యూలైన్లలో మరమ్మతులు ఉంటే వెంటనే పనులు చేపట్టాలని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ పెద్దిరాజులు సిబ్బందికి సూచించారు. ఆదివారం దేవస్థానంలోని క్యూ కాంప్లెక్స్, క్యూ లైన్‌లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూ కాంప్లెక్స్‌లో, క్యూలైన్లలో బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. క్యూలైన్లలో అవాంఛిత సంఘటనలు నిరోధించేందుకు అత్యవసర సమయాలలో ఉపయోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేసిన అత్యవసర గేట్లు సజావుగా పని చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లోని మంచినీటి కుళాయిలు, వాష్‌బేషన్లు వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. క్యూలైన్లో ప్రారంభంలోనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. క్యూ కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్ల పట్ల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.


మాట్లాడుతున్న దేవస్థానం చైర్మన్ చక్రపాణి రెడ్డి

భోగి మంటల్లో 'ఎస్మా'

- సిఎం, మంత్రి, సజ్జల పోస్టర్లు దగ్ధం - వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన - 34వ రోజూ నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె 34వ రోజు ఆదివారం కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు వినూత్న రీతిలో భోగి మంటల్లో ఎస్మా జీవో 2 కాపీలను, షోకాజ్ నోటీస్‌లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ పోస్టర్లను భోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. 'ఇవి భోగి మంటలు కాదు.. మా ఆకలి కేకల మంటలు.. పండుగ రోజు కూడా మమ్మల్ని రోడ్లపై కూర్చోబెట్టిన ఘనుడు సిఎం జగన్ మోహన్ రెడ్డి.. మా జీతాలు పెంచమంటే ప్రభుత్వం, మంత్రులు, సలహాదారులు ఆర్థిక సమస్యలని చెబుతున్నారు. మరి సజ్జలకెందుకు నెలకు లక్షల రూపాయలు ఇస్తున్నారు..? సజ్జల ప్రభుత్వానికి ఉచిత సేవలు చేయొచ్చు కదా..? ప్రభుత్వ సలహాదారు పదవి నుండి సజ్జలను తక్షణమే తప్పించి నేరుగా సిఎం జగన్ మోహన్ రెడ్డి చర్చలు జరపాలి' అని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు.

నంద్యాల కలెక్టరేట్ : ఎస్మాలకు, షోకాజ్ నోటీసులకు భయపడేది లేదని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదుర్కొంటామని, సజ్జల తాటాకు చప్పుళ్లకు బెదిరేవారు ఎవరూ లేరని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, పట్టణ అధ్యక్షులు డి.లక్ష్మణ్, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మలమ్మ, ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మె 34వ రోజు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరం వద్ద భోగి మంటలు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఎస్మా జీవో ప్రతులను, షోకాజ్ నోటీసుల ప్రతులను, ముఖ్యమంత్రి **మిగతా 6వ పేజీలో...**


నంద్యాలలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట భోగి మంటల్లో ఎస్మా, షోకాజ్ నోటీసు ప్రతులను, సిఎం, మంత్రి, సజ్జల పోస్టర్లను దగ్ధం చేస్తూ అంగన్వాడీల నిరసన


కృష్ణుడును పరామర్శిస్తున్న నాయకులు బండి జయరాజు

టిడిపి నాయకుడు కృష్ణుడును పరామర్శించిన బండి జయరాజు

ప్రజాశక్తి - పాములపాడు : పాములపాడు మండలం వేంపెంట మాజీ సర్పంచి రామ సుబ్బమ్మ భర్త టిడిపి నాయకులు గాండ్ల కృష్ణుడును నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి బండి జయరాజు ఆదివారం పరామర్శించారు. గాండ్ల కృష్ణుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బండి జయరాజు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకుంటారని ఆయనకు ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదిరెడ్డి, పెద్దరాజ్ అయ్యా, చంద్రగౌడు, బాలకృష్ణ, పాలమర్రి నాగరాజు, రవిచౌదరి, నరసింహ పాల్గొన్నారు.

తిరునాలలో డ్యాన్స్ కార్యక్రమాలకు అనుమతి లేదు : సిఐ

ప్రజాశక్తి - పగిడ్యాల : సంక్రాంతి పండగను పురస్కరించుకొని పడమర ప్రాతకోట నాగేశ్వర స్వామి, తూర్పు ప్రాతకోట గ్రామాలలో నిర్వహిస్తున్న కాశీ విశ్వేశ్వర స్వామి తిరునాళ్లలో ఎటువంటి డ్యాన్స్ కార్యక్రమాలకు అనుమతి లేదని నందికొట్కూరు రూరల్ సిఐ విజయ భాస్కర్ తెలిపారు. ఆదివారం స్థానిక ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో ప్రాతకోట గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సిఐ మాట్లాడారు. అనుమతులు లేకుండా డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుషుల చెక్కభజనకు మాత్రమే అనుమతి ఉందని, మహిళల చెక్కభజనకు అనుమతి లేదన్నారు. తిరునాళ్లను కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామస్తులకు సూచించారు. రథోత్సవం రోజు ప్రోటోకాల్ పాటిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ముచ్చుమర్రి ఎస్సై జయ శేఖర్, బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ

కొత్త వంగడాలపై రైతుల ఆసక్తి

- 100 ఎకరాల్లో పైగా పొగాకు పంట సాగు

ప్రజాశక్తి - రుద్రవరం

రైతులు ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఎక్కువ శాతం వరి, మిరప, పత్తి మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. దీంతో రైతులు ఎక్కువ శాతం పంట మార్పిడి పద్ధతులు పాటించకపోవడంతో ఎక్కువ పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినప్పటికీ తక్కువ దిగుబడులు వస్తూ ఉండడంతో నష్టాల బారిన పడుతున్నారు. కొందరు రైతులు నష్టాల బారి నుండి బయటపడటానికి కొత్త వంగడాల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. పంట మార్పిడి పాటించడంతో పాటు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు గడిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ఆలమూరు, నరసాపురం, ముత్తలూరు, టీ కొట్టాల, శ్రీరంగాపురం, డి కొట్టాల తదితర గ్రామాలలో రైతులు పొగాకు పంట సాగు చేశారు. చుక్క బోల్ రకానికి చెందిన పొగాకు పంటను ఎకరాకు రూ. 70 నుంచి 80 వేల దాకా పెట్టుబడులు పెట్టి పంట సాగు చేశారు. ఈ రకం పొగాకు పంట మంచి దిగుబడులు వస్తుండడంతో ఎకరానికి పొగాకు పంట 12 క్వింటాళ్ల దాకా దిగుబడులు వస్తున్నాయి. క్వింటా రూ. 15000 దాకా ధర పలుకుతుంది. దీంతో రైతుకు పెట్టుబడులు పోను కొంత ఆదాయం వస్తుండడంతో రైతులు కొత్త వంగడాల పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.


ఆశాజనకంగా ఉన్న పొగాకు పంట


పంట కోత కోసి ఎండబెట్టిన పొగాకు పంట

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బెలుం గుహల వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు భోగిమంటల ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. పూర్వ విద్యార్థి గూడూరు శివరామి రెడ్డి మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకోవడంతోపాటు వారి కుటుంబ యోగక్షేమాలు తెలుసు కోవడం, ఎవరు ఎంత స్థాయిలో ఉన్నప్పటికీ ఈ గెట్ గెదర్‌కు హాజరు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవికుమార్, మల్లికార్జున్ రెడ్డి, పవన్, హరి, సువర్ణ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక జీవోలు దగ్ధం

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, జీవోలను ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు భోగి మంటలలో టిడిపి నాయకులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాషా, శివప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు నేడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు రాబోవు ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నేడు అంగన్వాడీలకు సిఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మూర్తి, సుబ్బరాజు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** సంక్రాంతి పండుగ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, నాయకులు బండి జయరాజు ఆధ్వర్యంలోపార్టీ కార్యాలయం ఆవరణంలో భోగి మంట వేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అవలంబిస్తున్న చీకటి జిఒలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే టిడిపి ప్రభుత్వం ఏర్పాటు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో షకీల్ అహ్మద్, జాకీర్ హుస్సేన్, రసూల్ ఖాన్, బ్రహ్మానంద రెడ్డి, మద్దిలేటి, మల్లికార్జున్ రెడ్డి, తమ్మడపల్లె ఏసేపు, వడ్డే శ్రీను, శ్రీకాంత్ గౌడ్, ఎల్లయ్య ఆచారి, ఎల్లేశ్వర్ రెడ్డి, భరత్ కుమార్, పాలమర్రి నాగరాజు, రవి చౌదరి, కళాకర్, మధు, కిరణ్, కళ్యాణ్, సాయి, నరసింహ పాల్గొన్నారు.


ఆత్మకూరులో ప్రజావ్యతిరేక జీఓలను దగ్ధం చేస్తున్న టిడిపి నాయకులు


ఇంటీరియర్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఎదగాలని జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు కోరారు. ఆదివారం చాగలమర్రిలోని కడప-కర్నూలు పాత హైవేపై ఖాదర్ భాష ఏర్పాటు చేసిన ఎంకెబి ఇంటీరియర్ స్పాట్ దుకాణాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. ఇలాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుంటే బ్యాంకులు కూడా రుణాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చక్రం బీడి షబ్బీర్, ఇబ్రహీం, బ్రాందీన్, గేట్లమాబు, బబ్లూ, జల్సాగౌస్, అబ్దుల్, ఖాదర్‌మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ఆదివారం కొత్త విద్యుత్ స్తంభాలను వైసిపి నాయకులు బి.పుల్లారెడ్డి, ఎం.పాములేటి(పామన్న), జె.వెంకట రమణ, మండల యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కరెంటు స్తంభాల సమస్యను ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డికి విన్నవించగా వెంటనే ఆయన స్పందించి దాదాపు 30 స్తంభాలు మంజూరు చేయించారని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే స్తంభాల సమస్య ఉందో అక్కడ నూతన స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీరంగాపురంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్న వైసిపి నాయకులు



పార్టీలో చేరిన వారిని వైసిపి కండువాలు కప్పి ఆహ్వానం పలుకుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

200 మంది వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని 40వ వార్డుకు చెందిన అల్తాఫ్ కుటుంబ సభ్యులు, మిత్ర బృందం 200 మంది స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైసిపి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుంచి వైసిపిలో చేరిన ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబంగా ఉందామని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, టిడిపి నుండి వైసిపిలో చేరిన వారు ఖాదర్ సాహెన్‌సా, ఫారుక్ ఫయాజ్, శ్రీకాంత్, నాగూర్ వలి, షేక్షావలి, కోటలింగం, అత్తర్ సికిందర్, ముంతాజ్, శివ, షహనాజ్, సుధాలక్ష్మి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

వెండి నాగ పడిగె వితరణ

ప్రజాశక్తి - పాణ్యం : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారికి కర్నూల్ టౌన్ రాజీవ్ నగర్‌కి చెందిన బ్రహ్మేశ్వర ఆచారి కుమారుడు డాక్టర్ వినోద్ ఆచారి 1 కేజీ 140 గ్రాముల వెండి నాగ పడిగెను వితరణగా ఆదివారం సమర్పించారు. అలాగే హైదారాబాద్ పట్టణానికి చెందిన సుబ్బయ్య కుమారుడు రామ నరసింహ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ. 1 లక్ష 50 వేలు విరాళంగా చెక్కు రూపంలో అందజేశారు. దేవస్థానం ఈఓ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, సిబ్బంది సుబ్బారెడ్డిలు దాతలకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు హైకోర్టు జడ్జికి సన్మానం

ప్రజాశక్తి - పగిడ్యాల : పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోట గ్రామంలో నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి హరినాథ్‌ను ఘనంగా సన్మానిస్తున్నట్లు గ్రామ పెద్దలు చిలకల శంకర్ రెడ్డి, అంబటి మోక్షం రెడ్డి, చిలుకల రామలింగేశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, ఎద్దుల రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం తూర్పు ప్రాత కోట గ్రామంలో చిలకల శంకర్ రెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. తూర్పు ప్రాతకోట గ్రామానికి చెందిన హరినాథ్ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేడు జడ్జి హరినాథ్ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు

వైభవంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని విశ్వరూప నగర్‌లోని కాళికామాత దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, ఉపాధ్యక్షురాలు దురుగడ్డ సావిత్రి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భోగి పండగ సందర్భంగా ప్రత్యేకంగా భోగిమంటలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సి గంగన్న, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ప్రవేట్ పాఠశాలల కమిటీ అధ్యక్షుడు అమిర్ భాష, భారతి ఉన్నత విద్యా మందిర్ పాఠశాల హెచ్ఎం నిర్మల వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి మహేశ్వరికి రెండున్నర తులం వెండి కుంకుమ భరణి, ద్వితీయ బహుమతి సుప్రజకు రెండు తులాలు వెండి కుంకుమ భరణి, మూడవ బహుమతి మేధకు ఒక తులం 80 గ్రాములు వెండి కుంకుమ భరణి అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పట్టణ సిఐ రమేష్ బాబు హాజరయ్యారు. ఆయన కాళికామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళికామాత దేవాలయ



ఆళ్లగడ్డ : సన్మానిస్తున్న దృశ్యం

కమిటీ వారు సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం శుభ పరిణామన్నారు. రాబోయే కాలంలో ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అనంతరం విశిష్ట అతిథులకు, అతిథులకు ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని సాయిబాబా పేటలో ఆదివారం వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వేసి భోగభాగ్యాలు పాడిపంటలు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** గడివేముల మండలంలోని గని గ్రామంలో మాజీ ఎంపిటిసి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భోగి మంటలతో సంక్రాంతి వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రజలు పనికిరాని పాత వస్తువులతో మంటలు వేసుకొని భోగిమంటలతో చలి కాచుకున్నారు.

పిల్లల తలపై భోగి పళ్ళు : భోగి పండుగతో సంక్రాంతి సంబరాలు మొదలవుతాయి. భోగి పండగ సాయంత్రం సమయంలో పెద్దలు తమ ఇంట్లో ఉన్న పిల్లలకు తలమీద రేగు పండ్లు పోసి దీవించారు. రేగిపళ్లను పిల్లల తల మీద పోయడం వలన వారి మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోతుందని నమ్మకం. మండలంలోని ప్రతి గ్రామంలో సంక్రాంతి సంబరాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించుకుంటారు.



గడివేముల : గని గ్రామంలో భోగి మంటల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా బిసి రాజారెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణ మాజీ సర్పంచి, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సోదరుడు బిసి రాజారెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆర్‌సి నాగిరెడ్డి, అడ్వకేట్ నాగేంద్ర రెడ్డి, మండల కార్యదర్శి ఖాదర్ బాషా, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ బత్తుల బాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, క్రైప పక్కిర రెడ్డి, కుందూరు రామచంద్రారెడ్డి, తలారి హరి, పసుపల కామేసు, పసుపల షేక్షావలి, తపాల పెద్ద దస్తగిరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బచ్చు భాస్కర్, వంకదార ప్రసాద్, కాసుల జంగం శెట్టి తదితర పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం

క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందని టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. ఆదివారం పాణ్యం ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డీ క్రీడా పోటీలు రసవత్తరంగా జరిగాయి. బహుమతి ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి హాజరై మాట్లాడారు. పాఠ్యాంశాలలో క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. పాణ్యం నుండి ఎంతో మంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిర పడ్డారని, కబడ్డీ అంటే గుర్తొచ్చేది పాణ్యం అన్నారు. పురుషుల విభాగంలో 42 జట్లు పాల్గొనగా గొనేగండ్ల జట్టు బండి ఆత్మకూరు జట్టుపై నెగ్గి రూ. 40 వేల ప్రైజ్‌మని సొంతం చేసుకుంది. మహిళల విభాగంలో 12 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో తమిళనాడు, చెన్నై జట్లు తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో విజాయానికేతన్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, నిర్వాహకులు గోపి, టిడిపి నాయకులు జయ రామ రెడ్డి, రంగ రమేష్, ఇప్ప సుధాకర్ తదుతరులు పాల్గొన్నారు.



కప్‌ను ప్రదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

డోన్ చైర్మన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-డోన్

డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ స్వగృహంలో సంక్రాంతి సంబరాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్‌తోపాటు స్థానిన వైసిపి నాయకులు జాకీర్, ఫణిరాజ్, కుమార్, బైసానిరాజు, బచ్చుసురేష్, గుప్త, ఆలసాయి, శంకర్‌గౌడ్, రాజబాబు, వారి వారి జీవిత భాగస్వాములు, బందుమిత్రులతో కలిసి తెలుగు సాంప్రదాయ దస్తులు పంచకట్టుతో భోగి పండగ నిర్వహించారు. భోగి మంటలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పండివంటలు, సాంప్రదాయ పద్ధతిలో తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమం నిర్వహించారు. డోన్ మున్సిపల్ పట్టణ ప్రజలకు , అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఛైర్మన్ సప్తశైల రాజేష్ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



భోగి మంటల సంబరాలోల మున్సిపల్ ఛైర్మన్ తదితరులు

అప్రజాస్వామిక విధానాలు నశించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-డోన్

పెండింగులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల రూ.18 వేల 96 కోట్ల వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేపడుతున్న యుటిఎఫ్ కార్యకర్తలను, ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి అక్రమంగా పోలీస్ స్టేషన్ కి తరలించిన ప్రభుత్వ వైఖరి నశించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ దమన కాండ నిరసిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం డోన్ పట్టణంలో యుటిఎఫ్ మండల నాయకులు పత్రికల్లో వచ్చిన పేపర్ క్లిప్పు లను భోగి మంటల్లో దహనం చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు బాబు మాట్లాడుతూ ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ఆధ్వర్యాన 3 దశల్లో పోరాటాలు చేయడం వల్లనే ఈరోజు ఉపాధ్యాయులకు భవిష్య నిధి రుణాలు చెల్లించారన్నారు. అయితే మిగిలిన ఆర్థిక బకాయిల చెల్లింపు సంగతి ఏంటని ప్రశ్నించారు. గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, సహాధ్యక్షురాలు శంషాద్ బేగం, ప్రసాద్, లక్ష్మి దేవి,రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

సంక్రాంతి సందర్భంగా సిద్దయ్య స్వీట్స్‌పై 10 శాతం తగ్గింపు

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణంలోని సిద్దయ్య స్వీట్స్ అండ్ బేకరీలో స్వీట్స్, కేకుల ధరలపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రొప్రైటర్ హుస్సేన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తగ్గింపు సోమవారం, మంగళవారం వర్తిస్తుందని చెప్పారు. ఈ సదవకాశాన్ని నందికొట్కూరు పట్టణ, పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సిద్దయ్య స్వీట్స్ అండ్ బేకరీ శారదా లాడ్జ్ బాలాజీ బుక్ స్టోర్ ఎదురుగా కేజీ రోడ్ నందికొట్కూరు సెల్ 9866724167కు సంప్రదించాలన్నారు. అలాగే డోర్ డెలివరీ చార్జీలతో చేయనున్నట్లు తెలిపారు.



సిద్దయ్య స్వీట్స్ అండ్ బేకరి

ప్రభుత్వ భూములను రక్షించాలి

- మాజీ సర్పంచి జయశీలమ్మ

ప్రజాశక్తి - ప్యాపిలి : మండలంలోని వెంగలాంపల్లె పరిధిలో 371 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి అక్రమణకు గురి కాకుండా కాపాడాలని మాజీ సర్పంచ్ జయశీలమ్మ, వెంకట రాముడు, ఓబులేసు సంబంధిత అధికారులను కోరారు. ఆదివారం ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న పనులను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 371 సర్వే నెంబర్ గల పొలంలో గతంలో కొంత పొలాన్ని వ్యవసాయ సాగు కోసం కొంతమంది రైతులకు పట్టాలు ఇచ్చారని, దీనిలో కొంత మిగులు భూమి ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పాతర్లమిట్ట అని కూడా పిలుస్తారని, గ్రామం నుంచి రైతుల పశువులు గొర్రెమందలు మేపుకొని, గ్రామం వదిలి మేపడానికి పాతర్లమిట్ట మీదుగా దారి ఉందని, ఈ దారిపై వెళ్లే కొండ వెనుక భాగాన 100 ఎకరాలకు పైగా సాగు భూమి ఉందని, ఈ పొలాలకు వెళ్లే రైతులు సర్వే నంబర్ 371 మీదుగా వెళ్లాలని, వర్షాకాలంలో అనువైనా స్థలమన్నారు. అక్కడ గొర్రెల కాపరులు ఉండడానికి దొడ్లను కూడా ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. వెంగలాంపల్లి గ్రామ ప్రజలకు ఉపయోగపడే ఈ భూమిని కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో రమణయ్య, కోదండ రామయ్య, రమేష్, తిమ్మప్ప, వినోద్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో సాఫ్ట్‌వేర్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

హైదరాబాద్ , బెంగుళూరు స్థాయిలో డోన్ పట్టణంలో సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ కోర్సులు ఆఫ్ లైన్ విధానంలో శ్రీసాయి గ్లోబల్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి శ్రీ ఇన్ఫోటెక్ అధ్వర్యంలో ఈనెల 30న ప్రారంభించనున్నారు. శ్రీ సాయి గ్లోబల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి శ్రీ ఇన్ఫోటెక్ సాఫ్ట్ వెర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో



సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు సంబంధించిన జాబ్ ప్లేస్మెంట్ శిక్షణ ఇస్తున్నామని నిర్వకులు తెలిపారు. పైథాన్, జావా , జావా స్క్రిప్ట్ , డేటా సైన్స్ ,సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కోర్సులను ఆఫ్ లైన్ క్లాసులతో ప్రారంభిస్తున్నామని సంస్థ అధినేత మేనేజింగ్ డైరెక్టర్ ఇమిడి లక్ష్మణ్ సాయినాథ్ తెలిపారు. జనవరి 30న - ఫ్రీ డెమో క్లాసులు, ఫిబ్రవరి 1న రెగ్యులర్ తరగతులు ప్రారంభం కానున్నాయని వివరించారు. అదేవిధంగా ఈ కోర్సులు అన్ని కూడా పూర్తిగా ఆఫ్ లైన్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. సాఫ్ట్ వేర్ కోర్సులు నేర్చుకోవడానికి చాలా మంది విద్యార్థిని విద్యార్థులు హైదరాబాద్ లేదా బెంగుళూరుకు వేళ్తున్నారని, ఇప్పుడు అంత దూరం , అంత డబ్బులు ఖర్చు లేకుండా డోన్ పట్టణం లోనే మంచి అనుభవం ఉన్న ట్రైనర్ తో క్లాస్ లు నిర్వహిస్తున్నామన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ నెల జనవరి 30న మా ఇనిస్టిట్యూట్ నందు డెమో క్లాస్ లు, అదేవిధంగా ఫిబ్రవరి-01వ తేదీ నుంచి రెగులర్ క్లాసులకు హాజరు కావాలన్నారు. ఆసక్తి ఉన్నవారు 8500089092 ఈ నెంబర్‌కు ఫోన్ చేసి, లేదా ఇనిస్టిట్యూట్‌లో ఫ్రీ గా రిజిస్ట్రర్ చేసుకోవాలని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి యువ నాయకుడు సయ్యద్ అబ్దుల్ ఖాలిద్ బాషా, కాంట్రాక్టర్ దౌలత్ భాష, సీనియర్ నాయకులు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు ఐక్యమత్యంగా ఆడాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి టిడిపి యువ నాయకుడు సయ్యద్ అబ్దుల్ ఖాలీద్ బాషా రూ. 15 వేలు, రెండవ బహుమతి దౌలత్ భాషా రూ. 10 వేలు, మూడో బహుమతి టిడిపి సీనియర్ నాయకులు నారాయణ రూ. 5 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

భోగి మంటల్లో 'ఎస్మా'

5వ పేజీ తరువాయి.. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ పోస్టర్లను బోగి మంటల్లో వేసి కాల్చి నిరసన తెలిపారు. అనంతరం దీక్షా శిబిరంలోనే అంగన్వాడీ కేంద్రాల్లోని ఫ్రీ స్కూల్ పిల్లలకు బోగి పళ్లు పోసి బోగి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న, రాధాకృష్ణవేణి, వరలక్ష్మి, నాగేశ్వరి, ఆయాలు నాగమ్మ, హరిత, మదార్ బీ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 34వ రోజు సమ్మెలో భాగంగా భోగి మంటల్లో ఎస్మా జీవోను దగ్ధం చేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, కోశాధికారి లక్ష్మీదేవిలు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు సురేంద్ర, అంగన్వాడీలు ప్రమీలమ్మ, లక్ష్మీదేవి, ప్రియాంక, వెంకటలక్ష్మి, రవణమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు. **సిపిఎం ఆధ్వర్యంలో జీవో 2 ప్రతులు దగ్ధం :** ఎస్మా జీవో 2ను రెండు రద్దు చేయాలంటూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో కాపీలను దగ్ధం చేసి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు రోడ్డుపైనే సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నారంటే ప్రభుత్వానికి వారిపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. సిపిఎం పట్టణ నాయకులు రామ్ నాయక్, నాగేశ్వరరావు, సురేంద్ర, దినేష్, ఐద్వా నాయకురాలు దాసమ్మ, స్వర్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌తో పాటు కాలనీ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. **పాములపాడు :** షోకాజ్ నోటీసులను భోగిమంటల్లో అంగన్వాడీలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, రమణమ్మ బాయ్, నాగ మద్దమ్మ, నాగమణి, శ్రీలత, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు విలేజ్ బుక్ కీపర్స్ (వివోఏ)ల సంఘం పూర్తి మద్దతు తెలిపింది. సంఘం గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య, కార్యదర్శి తిక్క స్వామి, అధ్యక్షులు నాగప్ప, సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, రంగస్వామి, బాల యేసు, సురేష్, చెన్నయ్య, రజక సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు. **రుద్రవరం :** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు షోకాజ్ నోటీసులను భోగి మంటల్లో వేసి, భోగి మంట చుట్టూ నృత్యం చేస్తూ నిరసనను తెలిపారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ఎస్మా జీవో 2 కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు జిల్లా నాయకులు పి.పకీర్ సాహెబ్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాగన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకురాలు మదర్ బి మాట్లాడారు. యూనియన్ నాయకులు ఉమాదేవి, లక్ష్మీదేవి, హరిత, కీర్తి, రజియా, నాగమ్మ, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శాంత, లలితమ్మ, గొర్రెల మేకల సంఘం జిల్లా నాయకులు ఎస్.రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు భోగి మంటల్లో ఎస్మా జీవోను దగ్ధం చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఈ.హరిత, నాగమణి, రమణమ్మ, శ్రీదేవి, నాగమణి, ప్రభావతి, పద్మావతి, సుభాషిని, వసంత, శ్రావణి, పార్వతి, సుగుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడిలు ఎస్మా కాపీలను భోగిమంటల్లో వేసి దగ్గం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అంగన్వాడీలు సాజిదాబి, వరలక్ష్మి, రాములమ్మ, పద్మావతి, ప్రభావతమ్మ, భాస్కరమణి, నారాయణమ్మ పాల్గొన్నారు. **చాగలమర్రి :** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ సర్కిల్లో నాయకులు పద్మావతి, నాగమణి, వసంత, వై పద్మావతి, సంజమ్మ, చంద్రకళ, వహీదా, హసీనా, ఇందుమతిల ఆధ్వర్యంలో ఎస్మా జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు భాష, ముల్లా గఫార్ ముల్లా ఆజీమ్, హనీఫ్, గుత్తి నరసింహులు, షరీఫ్, అబ్దుల్లా, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాబుచాన్, రెహనా, గురమ్మ, నసీమన్, జ్యోతి, ఆస్థానమ్మ పాల్గొన్నారు. **మహానంది :** మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు షోకాజ్ నోటీసులను భోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. దీక్షా శిబిరం వద్ద అంగన్వాడిలు సంక్రాంతి వేడుకలు నిర్వహించి, సమస్యలను గొబ్బి పాటల రూపంలో పాడుతూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు చండీ దేవి, సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, ఖైరున్, గౌరీ, మహేశ్వరి, పుష్పకళ, తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు భోగి మంటల్లో జీవో కాపీలు కాలుస్తూ నిరసన తెలిపారు. యూనియన్ మండల నాయకురాలు వెంకటమ్మ, ధనలక్ష్మి, మరియమ్మ, సుబ్బలక్ష్మి, ఆదిలక్ష్మి మాబునిస, హైమావతి, సూర్య ప్రభావతి, ప్రభావతి, వెంకటమ్మ, భారతి, విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్ పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** జూపాడు బంగ్లా తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. వ్యకాసం జిల్లా నాయకులు ఎం కర్ణ, యూనియన్ నాయకులు వెంకటరమణమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్లలోని పాత బస్టాండ్‌లో అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు ఎస్ గుల్జార్బి ఆధ్వర్యంలో భోగిమంటల్లో ఎస్మా చట్టం ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేభారాణి, అంగన్వాడీలు కమల, సులోచన, శివలక్ష్మి, వెంకటలక్ష్మి, నారాయణమ్మ, ఆదిలక్ష్మి, పుష్పావతి, రాధాదేవి, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, రాజేశ్వరి, దస్తగిరి అమ్మ, విజయమని పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు ప్రభుత్వ జీవో కాపీలను భోగిమంటల్లో వేసి కాల్చి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, డివిజన్ కార్యదర్శి జె.వి. సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, వరలక్ష్మి మల్లేశ్వరి, తులసి, పద్మ, సుకన్య, సుమలత, చంద్రకళ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు భోగి మంటల్లో ఎస్మా జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకుడు దావీదు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సభ్యులు పద్మావతి, రేణుక, లీలావతి, శ్రీదేవి, ప్రభావతి, సరిత, రామలక్ష్మి, ఓబులమ్మ, అనిత, వసుంధర, భాగ్యలక్ష్మి, రేణుక, రామేశ్వరి, సుజాత, సుజని తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న అంగన్వాడి దీక్షలు 34వ రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గాంధీ, పెద్దక్క, శాంతమ్మ, సుధామని, భారతి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి రమేష్ బాబు పాల్గొన్నారు. **వెలుగోడు :** వెలుగోడులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు జీవో 2 పత్రాలను భోగి మంటలలో దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రామదాసు, నాగమోహన్, అంగన్వాడీలు పాల్గొన్నారు.



బేతంచెర్లలో ఎస్మా జీవో కాపీలను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు



ఆత్మకూరులో..



పాములపాడులో..



నందికొట్కూరు టౌన్‌లో..



జూపాడుబంగ్లాలో..



పాణ్యంలో..



బనగానపల్లెలో..



ఆళ్లగడ్డలో..



వెలుగోడులో..



నంద్యాలలో పిల్లల తలపై భోగి పండ్లు పోస్తున్న అంగన్‌వాడీలు